గాంధీ స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో

# వలసల సందర్భం: సాహిత్య, సాంస్కృతిక, అనువాద దృక్పథాలు

అనే అంశంపై జాతీయ సదస్సు

6–8 జనవరి 2020

## పత్ర సమర్పణకు ఆహ్వానం

యుద్ధాలు, విపత్తులు, వాతావరణం, విభజన, ఉపాధి, విస్థాపన వంటి వివిధ కారణాల వల్ల ప్రజలు వలసపోతారు. ఈ బలవంతపు వలసలకు ఎన్ని కారణాలున్నా, వీటి గాయం నుంచి వారికి ఉపశమనం ఉండదు. ఇది ప్రజల జ్ఞాపకాలలో నిలిచిపోయి, వారి మనుగడ, ప్రతిఘటనలలో భాగమై జానపద కథలు, ప్రదర్శనలు, సాహిత్యాలలో నమోదవుతుంది. ఈ అనుభవాలను స్పష్టమైన రూపాల్లోనూ, కథలు, పాటలుగానూ అనువదించడం సంక్లిష్టమైన ప్రక్రియ. వలస అనేది ప్రజలను కొత్త సంస్కృతి, భాష, సమాజాలతో పరిచయం చేస్తుంది. విభిన్న భాషలు, ఆచారాల సమ్మేళనంలో వలస కథలు ఒక సముచిత స్థానాన్ని కనుగొనడానికి ప్రయత్నిస్తున్నప్పుడు, ప్రజలు తమదైన గుర్తింపు కోసం పోరాడతారు. మరోలా చెప్పాలంటే, సంచరించేది వాచకం మాత్రమే కాదు, రచయిత కూడా. ఈ సంచార ప్రభావం భాష, పాఠక గణం, శైలి, ప్రక్రియల సరిహద్దులు దాటుతుంది.

ఈ పోరాటానికి సాహిత్యం ఒక సాక్షీ మాధ్యమంగా ఉంటూ, కొంగ్రొత్త సాహిత్య పదబంధాలు, శైలుల ద్వారా ఈ పోరాటపు ఆనవాళ్ళను పరిరక్షిస్తుంది. ఉదాహరణకు, ఒకవైపు ప్రవాసీ సాహిత్యం మనకు "రెండుసార్లు విస్థాపితులు" అనే భావనను పరిచయం చేస్తుండగానే, "జహాజీ సంగీతం" వంటి మిశ్రమపదబంధాలు కరేబియన్ సమాజంలో భారతీయతను ఎప్పుడో పట్టి నిలిపాయి. అదేవిధంగా బెన్యమిన్ మలయాళంలో రాసిన "జాస్మిన్‌డేస్", "గోట్‌డేస్" నవలలు వరుసగా అరబ్ నిరసనల్లో చిక్కుకున్న, గల్ఫ్ ప్రాంతంలో తప్పిపోయిన కథా నాయకులను చిత్రించి, ఆంగ్లంలో ప్రజాదరణ పొందాయి. మరి ఈ రకమైన రచన కేరళకు చెందుతుందా, మధ్యప్రాచ్యానికా? ఈ సందర్భంలో మనం గుర్తించాల్సిన అంశం ఒకటుంది. ఈ మానవ వలసల యాత్రాకాలంలో, మాధ్యమ/ ప్రక్రియల నిర్దిష్ట నిర్వచనాలను అతిక్రమించి, పరాయీకరణ, సాంస్కృతిక సమ్మేళనం, వివక్షలను వ్యక్తీకరించే అనేక రూపాలు పరిణమిస్తాయి. దీనికి కారణం సంస్కృతిని వలస వైవిధ్యభరితమైన ఆలోచనల తలంపై అనువదిస్తూ, మిశ్రమ

సాంస్కృతిక వ్యక్తీకరణల ద్వారా సమైక్యత సాధ్యమవుతుందని ఆశిస్తుంది. కానీ తరచుగా ఈ ఆశాభావానికి సవాళ్ళు ఎదురవుతాయి. అలాంటి సాంస్కృతిక వ్యక్తీకరణలు అవమానాలకు, నిర్లక్ష్యాలకు గురవుతాయి.

ఇటీవలి కాలంలో, ప్రజానీకాన్ని, జాతి రాజ్యాలను, ప్రభావితం చేసేలా ప్రపంచ వ్యాప్తంగా వలసలు పెరగడాన్ని మనందరం గమనిస్తూనే ఉన్నాం. ఈ వలసల ప్రవాహం మన దేశంలోనే కాక, అమెరికా, ఐరోపా దేశాల్లో కూడా పెరుగుదల, అభివృద్ధిపై దీని ప్రభావం ఏరకంగా ఉంటుందన్న కొత్త చర్చకు దారితీసింది. చాలా తరచుగా ఇటువంటి చర్చలు వలసదారులను ఆశ్రయం పొందకుండా నిరోధించడమే గాక, వారిని అమానవీయంగా చిత్రించి, అన్ని చెడులకు కారణంగా చూపుతాయి. ఎందువల్ల? వలసపోయిన వారి సంస్కృతి, భాష అక్కడి ప్రజలను అభద్రతా భావానికి గురిచేస్తాయా? అది అక్కడి సాహిత్య సంప్రదాయాన్ని సవాలు చేస్తుందా? చేస్తే ఏవిధంగా? వలసపోయిన వారిలో ఇదమిద్ధంగా వివరించలేని భయం స్వభావమేమిటి? ప్రధాన స్రవంతి అంచుల్లోకి నెట్టబడినప్పుడు వలసపోయినవారు ఏవిధంగా స్పందిస్తారు? వలసకు తగిన స్థానం ఇవ్వడంలో అనువాదం పాత్ర ఏమిటి? ఈ ప్రశ్నల సందర్భంలో, ఈ సదస్సు ఈ క్రింది విషయాలను అవగాహన చేసుకునే ప్రయత్నం చేస్తుంది:

1. వలసదారుల పట్ల ఆందోళన, భయం నిర్మించి, ప్రచారం చేసే పద్ధతి, దాని రూపాలు
2. వలసదారుల ఉనికిని నమోదు చేయడానికి ఆవిర్భవించే ముద్రిత కథలు, ప్రదర్శనలు, కళారూపాల సంకీర్ణ, మాధ్యమాతీత (transmedial) నెట్‌వర్క్

ఈ సదస్సు సాహిత్య, సాంస్కృతిక, అనువాద, **సామాజిక శాస్త్రాల విద్యార్థులు**, **పరిశోధకులు**, **ఈ రంగాల్లో ఇటీవలే అడుగిడినవారిని**, **ఆహ్వానిస్తోంది**. ఆంగ్ల, స్థానిక సాహిత్య సంప్రదాయాలు అందించే వలస సాహిత్యం, జానపద గాథలు, ప్రదర్శనలను తమ పత్రాల్లో పరిశీలించి, బహిష్కరణ యొక్క వివిధ రూపాల గూర్చి విలువైన ఆలోచనలు పంచుకోవాలని ఆశిస్తుంది. **సదస్సు ఈ క్రింద పేర్కొన్న అంశాలపై దృష్టి సారించాలని అనుకుంటున్నప్పటికీ, వాటికే పరిమితం కావాల్సిన అవసరం లేదు**:

వలస సాహిత్యం

ప్రవాసీ సాహిత్యం

వలస-అనువాదం

వలసదారుల మధ్య సంఘీభావం-అనువాదం

వలస-అనువాదం-ప్రతిఘటన

వలస–జ్ఞాపకాలు

వలస–పరాయీకరణ–సాంస్కృతిక సమ్మిశ్రిత (acculturation)

సాంస్కృతిక సాంకర్యం

వలస–హింస (Persecution)

వలస–ఉపాంతీకరణ

వలస–చలనచిత్రం

వలస–భాష–శైలి

కళారూపాల/లో వలస

వలస–ప్రదర్శనా సంబంధ పరివర్తనాలు

**ముఖ్యమైన తేదీలు:**

పత్ర సారాంశ సమర్పణ: 31 అక్టోబర్ 2019

అంగీకారం తెలిపేది: 15 నవంబర్ 2019

పూర్తి నిడివి పత్రాల సమర్పణ: 30 నవంబర్ 2019

**పత్ర సమర్పణకు మార్గదర్శకాలు:**

మీ పరిశోధనా పత్రాల సారాంశాన్ని సుమారు 300 నుంచి 400 పదాలలో నాలుగైదు కీలక పదాలతో gshsconference@gitam.edu లేదా gshsconf2020@gmail.com కు సమర్పించాలి. పరిశోధన పత్ర శీర్షిక, ఉప శీర్షికలతో కూడిన పత్రాలను వర్డ్ డాక్యుమెంట్‌లో సమర్పించాలి. రచయిత పేరు (మిస్టర్, మిస్, డాక్టర్ వంటివేమీ లేకుండా), సంస్థాగత అనుబంధం, సంప్రదింపుల వివరాలతో ప్రత్యేక పత్రాన్ని పంపాలి. పూర్తి నిడివి పత్రాన్ని సమర్పించాకే దానిని సదస్సులో అనుమతిస్తాం.

ఎంపిక చేసిన పత్రాలను ఐఎస్‌బీఎన్ సంఖ్యతో పుస్తక రూపంలో ప్రచురిస్తాం.

**రిజిస్ట్రేషన్ ఫీజు:**

సదస్సు జరిగే రోజులలో కాన్ఫరెన్స్ కిట్, తేనీరు, మధ్యాహ్న భోజనాలతో కలిపి (బస మినహా)

పరిశోధక విద్యార్థులకు (రీసెర్చ్ స్కాలర్స్): రూ.1,000/-

అధ్యాపకులకు: రూ.2,000/-

- ఉమ్మడిగా పత్రాలు సమర్పించే రచయితలిద్దరూ విడిగా పేర్లు నమోదు చేసుకోవాలి.
- పత్రాలను సమర్పించే వారంతా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను 24 డిసెంబర్ 2019లోపు పూర్తిచేయాలి.
- ఈ ప్రక్రియ వివరాలన్నింటినీ 25 అక్టోబర్ 2019 నుంచి వెబ్‌సైట్‌లో (https://gshs.gitam.edu/) అందుబాటులో ఉంచుతాము.
- వసతి ఏర్పాట్లుకు సహకరిస్తాం. నిధుల లభ్యతకు లోబడి పాల్గొనే వారికి ఆర్థిక సాయం ఉండొచ్చు.